


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 2, ఏప్రిల్ 2025 | పేజీలు: 04


# రామదూత పునఃప్రతిష్ఠకు సన్నద్ధం..

- జగత్‌పల్లిలో ఆంజనేయ స్వామి, సీతారాముల ఆలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్తుల తీర్మానం
- ఆగమ శాస్త్రం ప్రకారం తీర్చిదిద్దేందుకు అడుగులు
- ఉగాది రోజున పదిహేను లక్షల పైచిలుకు విరాళాల ప్రకటన
- విశ్వావసు నూతన సంవత్సరంలో పుణ్యకార్యానికి సంకల్పం తీసుకున్న గ్రామస్తులు

పెద్దమందడి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 1:

లోక కళ్యాణార్థం వసంత నవరాత్రుల్లో భువి పైకి వచ్చిన రామావతారం రోజున ఉగాది పర్వదినాన జగత్‌పల్లి గ్రామంలో రామదూత, సీతారాముల ఆలయాన్ని పునర్నిర్మించి పునః ప్రతిష్ట చేసేందుకు గ్రామస్తులు ఏకోన్ముఖంగా తీర్మానం చేశారు. సుమారు 75 ఏళ్ల కిందట జగత్‌పల్లిలో కొలువైన ఆంజనేయ స్వామి ఆలయం ఆగమ శాస్త్రానికి అణువుగా లేదని భావించిన గ్రామస్తులు కులాలకతీతంగా మిగతా 2లో..





# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కొనసాగుతున్న స్టీల్ తొలగింపు



- వేగంగా కొనసాగుతున్న కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు
- సహాయ చర్యలకు ఆటంకంగా ఉన్న స్టీలు, ఇనుము సొరంగం నుండి తొలగింపు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్ చారగొండ వెంకటేష్)-ఏప్రిల్ 02:

ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి, మంగళవారం ఎస్ఎల్‌బిసి, టన్నెల్ ఆఫీస్ వద్ద సొరంగం ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహాయక బృందాల ఉన్నత అధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొరంగంలోపల జరుగుతున్న సహాయక చర్యలపై, సహాయక బృందాలు చేపడుతున్న పనులపై మిగతా 2లో..




# పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం..



- పాలకుర్తి నియోజవర్గం వ్యాప్తంగా వేడుకలు
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం
- స్వాగతం పలికిన ప్రజలు, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు
- పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

మెయిన్ ఫోటో..


# రామదూత పునః ప్రతిష్టకు సన్నద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

ఊరి బాగు కోసం ఆలయాన్ని పునర్ నిర్మించాలని సంకల్పించారు. ఇందులో భాగంగానే గ్రామంలోని అన్ని కులాల వారు కులాల కమిటీలుగా ఏర్పడి ఎవరికివారు మనస్ఫూర్తిగా ఆలయ నిర్మాణం కోసం కోటి రూపాయలు అంచనా అవుతుందని భావించి అప్పటికప్పుడు 50 వేల నుంచి లక్ష దాకా సుమారు 13 లక్షలను దాతలు ఒక్కొక్కరుగా విరాళాలు ప్రకటించారు. ఈ 13 లక్షల్లో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండానే ముందుకు వచ్చి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆలయ నిర్మాణంపై ముందుకు ఇలా..!

ఆలయ పునర్ నిర్మాణం పై ఇప్పటివరకు గ్రామస్తులు 13 లక్షల పైచిలుకు ప్రకటించగా వాటిని త్వరలోనే దాతల నుంచి సేకరించి బ్యాంక్ అకౌంట్లో జమ చేయనున్నారు. మిగతా వాటిని ఎండోమెంట్, చినజీయర్ స్వామి ట్రస్ట్, రాజకీయ నాయకులు, భక్తి పరులు, ఔదార్యం కలిగిన దాతల నుండి వాటిని సేకరించాలని భావిస్తున్నారు. మిగతా నిధుల



సమకూర్పుకు ముందుకెళ్లడంపై మరికొన్ని దఫాలు సమావేశమై మెజారిటీ గ్రామస్తుల అభిప్రాయం మేరకు ముందుకు సాగాలని గ్రామ ఆలయ కమిటీ పెద్దలు యోచిస్తున్నారు.

## మారనున్న ఆలయం రూపురేఖలు

ప్రస్తుతం ఉన్న ఆలయం భక్తులకు, భగవంతుడికి, దేవతామూర్తులకు అనువుగా లేదని నూతనంగా పునర్ నిర్మించే ఆలయాన్ని భక్తుల తాకిడికి అనుగుణంగా ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మించాలని భావిస్తున్నారు. దానికి తోడు ఆలయంలో ఆంజనేయుడు, శివాలయం, నవగ్రహాలు, నాగ ప్రతిష్టలు, సీతారాముల మూర్తులను సైతం ఆలయంలో వేరువేరుగా ఏర్పాటు చేస్తే అన్ని రకాల పూజలకు, నవగ్రహ శాంతి పూజలకు, నాగ దోష నివారణ పూజలు చేయించుకునేందుకు భక్తులకు వెసులు బాటు కలగనుంది. గ్రామంలో ఆలయాల పునః ప్రతిష్ట చేయాలని ఎన్నో రోజులుగా గ్రామస్తులు ఒక ఆలోచనకు వచ్చినప్పటికీ దానికి విశ్వా వసు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన బీజం పడి అనుకున్నదే తడవుగా సుమారు 13లక్షలకు పైచిలుకు విరాళాలు ప్రకటించడంతో ఆలయ పునః ప్రతిష్ట సంకల్పం అనుకున్న సమయం కంటే ముందే పూర్తవుతుందని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క రోజులోనే 13 లక్షల పైచిలుకు విరాళాలు ప్రకటించడంతో ఆలయ అర్చకులు శ్రీరాములు దాతలకు బొట్టు పెట్టి తలపై అక్షింతలు వేసి దీవించారు. పూర్వావసు నూతన సంవత్సరంలో జగత్ పల్లి గ్రామస్తులు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో విలసిల్లాలని ప్రార్థించారు.





# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కొనసాగుతున్న స్టీల్ తొలగింపు పనులు

(మొదటిపేజీ తరువాయి..)

వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బిసి, ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బిసి, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న స్టీలు, ఇనుము పదార్థాలను నిర్విరామంగా టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టీబీఎం చివరిభాగాలను కత్తిరించి మట్టి తవ్వకాలు చేపట్టినట్లు, సహాయక పనులకు అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను బయటకు తరలిస్తున్నట్లు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు వివరించారు. కేంద్ర రాష్ట్ర సహాయక బృందాలు సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని, తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి అధికారి మాధవ రావు, ఎన్డిఆర్ఎఫ్ అధికారులు మన్మోహన్ యాదవ్, సత్యనారాయణ, ఎస్డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి జయ ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేత చంద్ర, రవీంద్రనాథ్, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి,కేరళ కడవర్ డాగ్స్ ప్రతినిధి, ప్రభాత్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.







# హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 1:

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వడ గాడ్పులు!

- ఈ రెండు నెలలు అత్యధిక ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 1:

దేశంలో ఈసారి ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాలు మినహా చాలా చోట్ల సాధారణ స్థాయి కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువ రోజులపాటు- వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ సారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు- పలు రాష్ట్రాల్లో సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 రోజులపాటు- తీవ్రమైన వడగాడ్పులు వీచే అవకాశం ఉన్నదని స్పష్టం చేసింది.మంగళవారం నుంచి శుక్రవారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గుతాయని ఐఎండీ తెలిపింది. శనివారం ఉత్తరాంధ్రలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ప్రస్తుత వేసవిలో ఏప్రిల్-జూన్ మధ్య ఎండలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ విభాగం ఐఎండీ అంచనా వేస్తోంది. మధ్య, తూర్పు ప్రాంతాల్లో, వాయవ్య రాష్ట్రాల్లో క్కువరోజులు వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఎక్కువ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి మించి నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా పలుచోట్ల సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయని ఐఎండీ తెలిపింది. రాబోయే మూడు నెలలపాటు- అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు ఎక్కువగా వడగాలులు వీస్తాయని తెలిపింది. మామూలుగానే ఎప్రిల్, నెలల్లో వడగాలులు నమోదవుతుంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువగా వడగాలుల రోజులు కొనసాగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఏప్రిల్‌లో దేశంలో చాలా ప్రాంతాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి తెలిపింది.ఏపిలో దాదాపు అన్ని జిల్లాల్లోనూ వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని ప్రకటించింది. సోమవారం నంద్యాల జిల్లా గోస్పాడులో 40.3, కర్నూలు జిల్లా కమ్మరచేడులో 40.2, అనంతపురం జిల్లా నాగసముద్రంలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో వేడి, ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించనుంది.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకుంటే ఆయన ఆశయాలను అడ్డుకున్నట్టే

**-విగ్రహ నిర్మాణానికి కలెక్టర్ స్పందించాలి**

**-స్పందించని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం**

**-కొరటికల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతించాలి.**

**-కెవిపిస్ జిల్లా అధ్యక్షులు, అంతటి. కాసన్న,**




అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 1

నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం పరిధిలోని కొరటికల్ గ్రామంలో గ్రామపంచాయతీ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుషరాములు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగిందని కెవిపిఎస్ మండల బాధ్యులు చింతల నాగరాజు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ.. గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మాణాన్ని అడ్డుకుంటే అంబేద్కర్ భావాజాలాన్ని అడ్డుకున్నట్టే అని అన్నారు. విగ్రహ నిర్మాణం పూర్తయ్య వరకు దళితులకు గ్రామంలో పోలీసులురక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు నిర్మించిన అనుమతి లేదు అనే కారణంతో దిమ్మెను తొలగించడం జరిగిందన్నారు. కాబట్టి ఇప్పుడు గ్రామపంచాయతీ అధికారులు అనుమతించాలని కోరారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో అంబేద్కర్ నిర్మాణానికి వినతిపత్రం కెవిపిఎస్,గ్రామ అంబేద్కర్ దళిత సంఘాల యువత ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. లేని పక్షాన కాలినడకన పాదయాత్ర చేస్తూ విగ్రహ నిర్మాణానికి అనుమతించే వరకు ఆర్డీవో కార్యాలయాని ముట్టడిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండె మల్లేష్, గ్రామ మాజీ సర్పంచ్ నాగయ్య గౌడ్,కెవిపిఎస్ గ్రామ నాయకులు ఆర్కపల్లి ప్రకాష్, ఆనంద్, దాసు, శ్రీశైలం, అనిల్, గణేష్, సాయి తేజ, వెల్టూర్ అంబేద్కర్ యూత్ నాయకులు బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీశైలం పాల్గొన్నారు.

# నేడు ఎస్ ఎల్ బి సి టన్నల్ ను సందర్శించనున్న మంత్రి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 2:

నేడు ఎస్ ఎల్ బి సి టన్నల్ ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్చించనున్నరని నాగర్ కర్నూల్ జిల్లా ఐ ఎన్ పి అర్ నుండి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఎస్ ఎల్ బి సి టన్నల్ లో జరుగుతున్న సహాయక చర్యలు..వేగంగా కొనసాగుతున్న కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు, టన్నల్ ల్లో ఎనిమిది మంది మృతి చెందగా అందులో ఇద్దరి మృత దేహాలను గుర్తించి మృత దేహాలను వేరీ సొంత రాష్ట్రలకు పంపించడం జరిగింది. మరో ఆరుగురి ఆచూకీ తెలియక పోవడం పై సహాయక చర్యలు వేగవంతం చేశారు. టన్నల్ పనులను పర్యవక్షిచేందుకు నేడు మంత్రి రానున్నారని ఒక ప్రకటనలో విడుదల చేశారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన TG IIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

పొకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్ 1




సదాశివపేట పట్టణము ఇస్రీతాబాద్ గ్రామంలో సన్నబియ్యం పంపిణి ప్రారంభించిన TGIIC చైర్మన్ నిర్మలా జెగ్గారెడ్డి ఇ కార్యక్రమంలో CDC చైర్మన్ గడీల రామ్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న పాటిల్ మార్కెట్ చైర్మన్ కుమార్. ఇస్రితాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టెగోస్ శ్రీనివాస్ .సయ్యద్ హాజీ.బ్రాలం శ్రీనివాస్ .సయ్యద్ రసూల్.అబ్దుల్ రఫీ.రాజ్ కుమార్. డప్పు రేణుక .కె.సునీల్ ఒగ్గు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిగా సారధిలో ఉద్యోగాలు కల్పించండి

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) ఏప్రిల్ 1



ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించడం సంగారెడ్డి జిల్ల అధ్యక్షుడు ఎండి హైమద్ ప్రధాన కార్యదర్శి గైనీ కుమార్ డిమాండ్ చేశారు ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోంది మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని పెట్టడం జరిగింది కానీ ఇప్పటివరకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు అసెంబ్లీ సమావేశాలలో డాక్టర్ హరీష్ బాబు గారు మాట్లాడడం జరిగింది అదేవిధంగా శాసనమండలిలో మెదక్ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి గారు మాట్లాడడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం ఇచ్చిన నెరవేర్చలేక పోతుంది కానీ నిరుద్యోగ కళాకారులు ఉపాధి లేక ఉద్యోగాలు లేక కళాకారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి కావున నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకొని సంస్కృత సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాం కళాకారు కొరకు అసెంబ్లీలో శాసనమండలిలో మాట్లాడిన హరీష్ బాబుకు షేర్ సుభాష్ రెడ్డి గారికి సంగారెడ్డి జిల్లా కళాకారుల పక్షమున అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి నిరుద్యోగ కళాకారులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము ప్రభుత్వము తొందరలో నిరుద్యోగ కళాకారులను సంస్కృతి సారధిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షుడు ఎండి హైమద్ ప్రధాన కార్యదర్శి గైనిక్ కుమార్ మహేష్ రవి మల్లేష్ రమేష్ ప్రభాకర్ మోహన్ కవిత యాదమ్మ సుజాత తదితర కళాకారులు పాల్గొన్నారు

# ఉర్కొండపేట గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం : ఐజి సత్యనారాయణ



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 1

శనివారం రాత్రి ఉర్కొండ పేట శివారులో వివాహితపై అత్యంత పాశవికంగా అత్యాచారం చేసిన 7 గురు నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఐజీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం ఉర్కొండ పేట గ్రామాన్ని సందర్శించారు. ఐజి వెంట జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున ఉన్నారు. అనంతరం ఐజి మీడియా తో మాట్లాడుతూ.. ఉర్కొండపేట ఆంజనేయ స్వామి దేవాలయ నిత్యం దైవ ఆరాధనలు , భజనలు,అఖండ భజనలు, చాలీసాలు, సుందరకాండ, పారాయణం తో పాటు శనివారం రాత్రంతా జాగరణ సాంప్రదాయ బద్ధంగా, సాంస్కృతిక పరంగా, భక్తి భావంతో కలిగిందే ఈ దేవాలయ ప్రాముఖ్యతని ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు.

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి అధిక భక్తులు ఈ దేవాలయానికి వస్తారని, దీనిని అదనుగా భావించిన ఈ క్రిమినల్స్ వచ్చిన వారి కదలికలను గమనిస్తూ వారిపై దాడులకు పాల్పడుతున్నట్టు సోమవారం తమ విచారణలో తెలిసిందని ఆయన అన్నారు.

అత్యాచారానికి పాల్పడిన నిందితులకు క్రిమినల్ లా, పోక్సో చట్టాలపై అవగాహనా ఉందన్నారు. మైనర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకొని వారి వద్ద నుంచి నగదు, వస్తువులు తీసుకొని వదిలేసేవారని ఐజీ సత్యనారాయణ అన్నారు. వివాహితలపై టార్గెట్ చేసినట్లు తెలుస్తుందన్నారు.

తెలివైన మైండ్ తో ఆలోచించి క్రైమ్ చేయడానికి పూనుకున్నారన్నారు.

జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందని, తప్పు చేసింది ఎవరైనా వదిలిపెట్టబోమని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని ఐజీ వెల్లడించారు.

# వెంకటాపురం గ్రామంలో ఉగాది రంజాన్ కానుకగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) ఏప్రిల్ 1



వెంకటాపూర్ గ్రామంలో ఉగాది రంజాన్ కానుకగా ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. నిరుపేదల కొరకు చరిత్రాత్మక నిర్ణయము సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రజలు ధన్యవాదాలు వ్యక్తం చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు డి కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్, నరేందర్, ప్రేమానందం,చిన్న పోచన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం

**-అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో నేటి నుండి తెల్ల రేషన్ కార్డుల వారికి చౌక ధర దుకాణాల్లో ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయనున్నట్లు అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని ఆయా నియోజకర్గాల్లో స్థానిక శాసన సభ్యులు మెగా రెడ్డి చౌక ధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో



కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం బియ్యం ఉచితంగా ఇవ్వనున్నారు. దీనికోసం జిల్లాలో 3309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ చేయుటకు అవసరమైన ధాన్యం నిల్వలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని తెల్ల రేషన్ కార్డు కుటుంబాలు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఉచిత సన్న రకం బియ్యాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# యాపర్లలో మేఘన్న అభయహస్తం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన దళిత యువకుడు నాగపూర్ శ్రీనివాస్ అనే వ్యక్తి అకాల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ రామ్ రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి మేఘన్న అభయహస్తం 6000 నగదు అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బీచుపల్లి, ఒకటవ వార్డు మాజీ మెంబర్ దామోదర్, సంతోష్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.



## ఆరూర్ గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంలో టి జి ఐ ఐ సి ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా ప్రారంభం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) ఏప్రిల్ 1

సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా టిజిఐఐసీ ఛైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్మల జగ్గా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఎన్నికల్లో హామీలు ఇచ్చిన మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి ఛైర్మన్ గడీల రాంరెడ్డి, తాసిల్దార్ సరస్వతి, ఉప తాసిల్దార్ వీరేశం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సదాకుల కుమార్ మండల అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ సర్పంచ్ మధు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేఘారెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వాలి

**-మండ్లదేవన్న నాయుడు, కాంగ్రెస్ నాయకులు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తిలో మంత్రి హోదాలో దౌర్జన్యాలు, దాడులు, భూకబ్జాలకు పాల్పడుతూ అవినీతికి తెరలేపిన నాయకుని ఎన్నికలలో ఓడించి మట్టి కరిపించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ యువ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం వనపర్తిలో మండ్లదేవన్న నాయుడు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలుపొంది ఏడాది కాలంలోనే వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు తీసుకెళు తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రజాభివృద్ధికి పెద్ద జీతగాడిలా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో ముందుకు



తీసుకెళుతున్నారన్నారు. అభివృద్ధి మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యేకు ప్రభుత్వ చీఫ్ విప్ పదవి కేటాయించడం ద్వారా సాధ్యమవుతుందని మండ్ల దేవన్న నాయుడు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావులు సహకరించి ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రభుత్వచీఫ్ విప్ పదవి కేటాయించేందుకు కృషి చేయాలని దేవన్న నాయుడు విజ్ఞప్తి చేశారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన తహశీల్దార్ నాగరాజు

నర్సింహులపేట నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి కోమిరే యాకయ్య ఏప్రిల్ 1



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం నంబర్(3) ద్వారా సన్న బియ్యం కార్యక్రమాన్ని మంగళవారం రోజున తహశీల్దార్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, తహశీల్దార్ వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇన్ని రోజులుగా ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం బీదవారు సైతం తినకపోవడం, వలన వినియోగదారులు వ్యాపారస్తులకు అమ్మడం వలన వ్యాపారస్తులు లాభపడ్డారని, ప్రభుత్వం అందించే ఉచిత బియ్యం పక్కదారి పట్టకుండా, ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మార్చి 30 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారని, అర్హులైన ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ప్రతి ఒక్కరూ సన్న బియ్యం చౌక ధరల దుకాణం ద్వారా తీసుకోవాలని తెలియజేశారు. రేషన్ బియ్యం తీసుకోవడంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గాని టోల్ ఫ్రీ నెంబర్ 1 8 0 0 -4250-0333 కు, ఫిర్యాదు చేయగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో,కిన్నెర యాకయ్య, నాయబ్ తహశీల్దార్ జరుపుల సుధాకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షులు జినుకల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కదుదుల రామకృష్ణ, సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, ఏరనాగి వెంకన్న, మండల నాయకులు కాసయాకన్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల యాదగిరి, ఎర్ర రవి, దూరు యాకయ్య, కొంపెల్లి యాకయ్య, డీలర్ గుండాల భిక్షం, దేవయ్య,రేషన్ వినియోగదారులు మొదలగు వారు పాల్గొన్నారు

# సన్నబియ్యం పథకం పేదలకు వరం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్ 01:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందని, ఈ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంకేపల్లి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది కానుకగా అమలు చేసిన సన్న బియ్యం కార్యక్రమాన్ని మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మండలంలో చిన్న వంగర గ్రామంలో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ సంకేపల్లి రవీందర్ రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. కార్డు ద్వారా



దొడ్డు బియ్యం ఇస్తుండడంతో పేద ప్రజలు ఇబ్బంది పడేవారని, వాటితో వండుకున్న అన్నం కొన్నిసార్లు అన్నం ముద్దగా మారి తినలేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇంతకు ముందు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యం దొడ్డుగా ఉండడంతో అమ్ముకుని మరికొంత డబ్బు కలిపి మధ్యరకం బియ్యంను ప్రజలు కొనుగోలు చేసుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు. ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వటం వల్ల ఆ ఇబ్బందులు పోయినట్లేనని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంచి కార్యక్రమాన్ని చేపట్టి పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు.